W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

1-2-2026





## వైరా మున్సిపాలిట చైర్ పర్సన్ రేసులో కట్టా స్వరూపరాణి



వైరా మున్సిపాలిటీ చైర్ పర్సన్ రేసులో పట్టణానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, అందరికీ సుపరిచితులు కట్టా కృష్ణార్జున్ రావు సతీమణి స్వరూపరాణి ముందు వరుసలో ఉన్నారు. సీనియర్ నాయకులుగా ప్రత్యేక గుర్తింపు పొందిన కృష్ణార్జున్ రావు బీఆర్ఎస్ గెలుపును తన భుజాలపై వేసుకున్నారు. తన తోటి సీనియర్ నాయకులను కలుపుకొని పోయి పార్టీ గెలుపే ధ్యేయంగా పనిచేసేందుకు సిద్ధమవుతున్నారు.

07





# ఖమ్మంలో మంత్రి సురేఖ

### మునిసిపల్ ఎన్నికల ఇన్ ఛార్జిగా నియమితులైన నేపథ్యంలో పర్యటన

### నేడు పార్లమెంట్ పరిధిలోని మునిసిపాలిటీలలో పర్యటన

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఖమ్మం జిల్లా ఇన్‌చార్జ్‌గా నియమితులైన మంత్రి కొండా సురేఖ శనివారం రాత్రి ఖమ్మానికి చేరుకున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా జిల్లాలో పర్యటించనున్న ఆమె, పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమై ఎన్నికల వ్యూహాలపై చర్చించనున్నారు. అలాగే ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించుతూ, మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా విస్తృత ప్రచారం చేపట్టనున్నారు. పార్టీ వర్గాలు తెలిపాయి.

ఖమ్మం, మహా





### ప్రత్యర్థులవి 'సొల్లు కబుర్లు'

# మావి చేతల పనులు!

### ఏదులాపురం ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ పార్టీపై మంత్రి పొంగులేటి

## ఘాటు విమర్శలు

'ఎన్నికలు రాగానే ప్రత్యర్థులు మీ ముందుకు వచ్చి 'సొల్లు కబుర్లు' చెబుతారు.. మాయమాటలతో మభ్యపెట్టే ప్రయత్నం చేస్తారు. కానీ, పదేళ్లు అధికారంలో ఉండి పేదవాడికి ఒక ఇల్లు కూడా ఇవ్వని వారు ఇప్పుడు ఏ మొహం పెట్టుకుని ఓట్లు అడుగుతారు?" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి బీఆర్ఎస్ పార్టీ పై నిప్పులు చెరిగారు. శనివారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 3, 4, 5, 6, 25వ వార్డుల్లో ఆయన విస్తృతంగా పర్యటించి ఎన్నికల శంఖారావం పూరించారు.

02



04

### వైభవంగా ఇరుముడి

## మహోత్సవం

మండల కేంద్రంలోని నాచేపల్లి గ్రామంలో శనివారం తిరుపతమ్మ, గోపయ్య స్వామి మాల ధారణ స్వాము లు, ఇరుముడి కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గురు స్వామి నెహ్రూ గురుస్వామి, గిరి గురుస్వామి, ఆధ్వర్యంలో ఇరుముడి కార్యక్రమం ను నిర్వహించారు. 41 రోజులపాటు నీయమ్మ నిష్ఠలతో ప్రత్యేక పూజలు చేసి దీక్షను పూర్తి చేశారు. అమ్మవారి సన్నిధి పెనుగంచిప్రోలు బయలుదేరారు.



07

## పోటీదారులకు టికెట్ల పరీక్ష..!

- నామినేషన్ ఘట్టం ముగిసింది..
- ఖరారు కానీ అభ్యర్థుల పేర్లు
- టికెట్ కోసం హై టెన్షన్‌లో అభ్యర్థులు
- ఎవరికి వారు ప్రచారం ప్రారంభించిన వైనం

మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ లభించ డంతో పాటుగా ఇటు రిజర్వేషన్లు ఖరారు కావడం అటు నామినేషన్ల ప్రక్రియ సైతం పూర్తయింది. అయినా అభ్యర్థి త్వాలు ఖరారు కాకపోవడం ఆశావహులకు అగ్ని పరీక్షలా మారింది.

FOLLOW: @ANNTELUGU
1-2-2026
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# ప్రత్యర్థులవి 'సొల్లు కబుర్లు' మావి చేతల పనులు!

- పదేళ్ల దొరల పాలనలో పేదలకు ఒరిగింది శూన్యం
- కమిషన్ల కక్కుర్తితో కట్టిన కాళేశ్వరం ఏమైందో చూడండి
- ఏదులాపురం ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ పార్టీపై మంత్రి పొంగులేటి ఘాటు విమర్శలు





**ఏదులాపురం మున్సిపాలిటీ:** "ఎన్నికలు రాగానే ప్రత్యర్థులు మీ ముందుకు వచ్చి 'సొల్లు కబుర్లు' చెబుతారు.. మాయమాటలతో మభ్యపెట్టే ప్రయత్నం చేస్తారు. కానీ, పదేళ్ళ అధికారంలో ఉండి పేదవాడికి ఒక ఇల్లు కూడా ఇవ్వని వారు ఇప్పుడు ఏ మొహం పెట్టుకుని ఓట్లు అడుగుతారు?" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి బీఆర్ఎస్ పార్టీ పై నిప్పులు చెరిగారు. శనివారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 3, 4, 5, 6, 25వ వార్డుల్లో ఆయన విస్తృతంగా పర్యటించి ఎన్నికల శంఖారావం పూరించారు. ప్రచార సభల్లో మంత్రి పొంగులేటి పదేండ్ల బీఆర్ఎస్ పాలనపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "గత దొరల పాలనలో పేదలు అనేక ఇబ్బందులు పడ్డారు. ఆనాటి పాలకులు తమ అకౌంట్లు నింపుకోవాలని చూశారే తప్ప, సామాన్యుల సంక్షేమాన్ని గాలికొదిలేశారు. లక్షల కోట్ల ప్రజాధనాన్ని కుమ్మరించి, కేవలం కమిషన్ల కోసం కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు నేడు కళ్లముందే కూలిపోతోంది. ఇది వారి అవినీతికి నిదర్శనం కాదా?" అని ప్రశ్నించారు. రెండు సార్లు అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజలను వంచించిన చరిత్ర వారిదని ఎద్దేవా చేశారు.

## చేతల ప్రభుత్వం.. ఇందిరమ్మ రాజ్యం

ఖమ్మం, మహా: తాము అధికారంలోకి వచ్చిన కొద్ది కాలంలోనే మాటను నిలబెట్టుకున్నామని మంత్రి స్పష్టం చేశారు. "మేము మాటలు చెప్పేవాళ్లం కాదు.. పనిచేసే వాళ్లం. రాష్ట్రవ్యాప్తంగా రూ. 22,500 కోట్లతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టాం. అర్హులైన ప్రతి పేదవాడికి ఇళ్ల స్థలంతో పాటు రూ. 5 లక్షల సాయం అందిస్తాం" అని భరోసా ఇచ్చారు. ఉచిత బస్సు ప్రయాణం, ?500లకే గ్యాస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలు క్షేత్రస్థాయిలో అమలవుతున్నాయని, ఇవే తమ ప్రభుత్వానికి నిదర్శనమని పేర్కొన్నారు.

## ఏదులాపురానికి కొత్త హంగులు

ఏదులాపురం మున్సిపాలిటీని రాష్ట్రానికే రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతానని మంత్రి పునరుద్ఘాటించారు. "వచ్చే వర్షాకాలం నాటికి మున్నేరు రక్షణ గోడను పూర్తి చేసి ప్రజల కష్టాలు తీరుస్తాం. ఎఫ్.సి.ఐ గోడౌన్ తరలింపుతో పాటు ఇక్కడ అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తాం. మీ కష్టం తెలిసిన మీ పెద్ద కొడుకుగా నేను మీకు అండగా ఉంటా" అని హామీ ఇచ్చారు. విపక్షాల సొల్లు కబుర్లను నమ్మకుండా, అభివృద్ధిని కాంక్షిస్తూ హస్తం గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.





# హోరెత్తిన ఎన్నికల ప్రచారం

**అశ్వారావుపేట, మహా:** అశ్వారావుపేట మున్సిపాలిటీ ఎన్నికల సమరంలో కారు గుర్తు గెలుపే లక్ష్యంగా బిఆర్ఎస్ పార్టీ ప్రచారాన్ని ముమ్మరం చేసింది. శనివారం కాసాని నాగశేష పద్మ, మాజీ జెడ్పిటిసి సున్నం నాగమణి ఆధ్వర్యంలో 19వ మరియు 22వ వార్డుల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. బిఆర్ఎస్ తెలుగుదేశం పార్టీలు ఉమ్మడిగా బలపరిచిన 19వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి నార్లపాటి శ్రీనివాసరావు, 22వ వార్డు అభ్యర్థి జుజ్జారపు శ్రీరామ్ మూర్తిల విజయానికి మద్దతు కోరుతూ నేతలు ఇంటింటికీ తిరిగారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ, స్థానిక సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేసే తమ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోహన్, రాజు మరియు పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొని ప్రచారాన్ని హోరెత్తించారు.

## పదవి విరమణ పొందిన పోలీసు దేవులకు సన్మానం



**ఖమ్మం, మహా:** ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూల మాలలు, శాలువలతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సన్మానంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ .. సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాధ్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలందించారని పోలీస్ కమిషనర్ కొనియాడారు. విధి నిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. ఉద్యోగ విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఉద్యోగ విరమణ పొందిన ఎస్సై డీ రామయ్య, ఏ ఆర్ ఎస్ ఐ లు ఎ.గోపి, ఎస్కే యాకుబ్ పాషా, హెడ్ కానిస్టేబుల్ పీ. శాంతారెడ్డి, హోంగార్డ్ పిఎల్సీ జీ వెంకన్న కార్యక్రమంలో అదనపు డీసీపి లు బొజ్జ రామానుజం, ప్రసాద్ రావు, ఏసిపి సుశీల్ సింగ్, ఆర్ ఐ శ్రీశైలం, నాగుల్ మీరా పోలీస్ అసోసియేషన్ ఇంచార్జి అధ్యక్షుడు వేంకటేశ్వర్లు, ఏ ఆర్ ఎస్సై లక్ష్మణరావు, ఖమ్మం జిల్లా హోం గార్డ్ సంక్షేమ సంఘం అధ్యక్షులు బంక శ్రీను, సభ్యులు సిహెచ్ నాగరాజు పాల్గొన్నారు.

## సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ నాయకులపై తప్పుడు ప్రచారం చేస్తే సహించేది లేదు



**చర్ల,మహా:** చర్ల పార్టీ మండల కమిటీ సమావేశం డీవీకే భవన్ లో శనివారం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి చింతకాయల సరళ అధ్యక్షతన వహించింది. అనంతరం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ భద్రాచలం డివిజన్ కమిటీ సభ్యులు దాసరి సాయన్న, మునిగేలా శివ ప్రశాంత్ మాట్లాడారు. చర్ల మండలంలో చీమలపాడు ఇసుక ర్యాంపు సొసైటీలో గత రెండు సంవత్సరాల నుండి అనేక సమస్యలతో సతమతం అవుతున్న ప్రజలు అన్యాయానికి గురవుతున్న ప్రజలకి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ అండగా ఉండాలని పార్టీని ఆశ్రయించిన తర్వాత సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ప్రజలకి అండగా ఉంటూ వాళ్ళ సమస్యల్ని పరిష్కారం చేస్తూ ముందు కొనసాగుతుందని వారు అన్నారు. కొయ్యురు గ్రామపంచాయతీలో రెండు ఇసుక రాంపులు నిర్వహిస్తున్నప్పటికీ చీమలపాడు, సుందరయ్యనగర్, రేగుంట, రామంజపురం గ్రామాలకు గాను ఇసుక ర్యాంపు నిర్వహించాలని బైలాలో ఉన్నప్పటికీ కొయ్యూరు గ్రామస్తులు వారి సభ్యత్వాన్ని బైలాకు విరుద్ధంగా చట్టానికి విరుద్ధంగా కొంతమంది వ్యక్తుల లబ్ధి కొరకు వారిని చీమలపాడు ర్యాంకులో సభ్యత్వం తీసుకునేలా చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.



## యమధర్మరాజు గా మెప్పించిన కొమరం దామోదర రావు

**దుమ్ముగూడెం,మహా:** తెలుగు దేశం పార్టీ దుమ్ముగూడెం మండల అధ్యక్షుడు కొమరం దామోదర రావు యమధర్మరాజు గా ఏకపాత్రాభినయంతో మెప్పించారు. ఈ పోటీలు మధిర పట్టణంలో జనవరి 29,30,31తేదిలలో శ్రీ సీతారామాంజనేయ కళా పరిషత్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర నాటక సమాజాల సమాఖ్య సౌజన్యంతో నిర్వహించిన జాతీయస్థాయి ఏకాంకికనాటిక, ఏకపాత్రాభినయం పోటీల్లో కొమరం దామోదర రావు “యమధర్మరాజు,, ఏకపాత్రాభినయం చేసి శ్రోతల ను మెప్పించారు. అనంతరం వారికి మెమోంటో, ప్రశంసాపత్రం కొండబాల కోటేశ్వరరావు,మధిర సర్పంచ్ చావ్లా రామరాజు, గడ్డం శ్రీనివాస్ రావు అందజేశారు. ఈ సందర్భంగా దామోదర రావు ను పలువురు అభినందించారు.

## కాలువలోకి దూసుకెళ్లిన స్కూటీ తల్లి, కూతురుకు తీవ్ర గాయాలు



**నేలకొండపల్లి, మహా:** కోదాడ-ఖమ్మం హైవే సర్వీస్ రోడ్డు ప్రమాదం జరిగింది. ప్రమాదవశాత్తు పంట కాలువ లోకి పల్టీకొడుతూ దూసుకెళ్లింది. దీంతో తల్లి, కూతురు కు తీవ్ర గాయాలైన ఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది....స్థానికుల కధనం ప్రకారం వివరాలు,ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండల కేంద్రం కు చెందిన తల్లి, కూతురు శనివారం స్కూటీ పై హైవే పక్కన సర్వీస్ రోడ్డు న బోదులబండ వైపు వెళ్తున్నారు. వెనక నుంచి లారీ వస్తుండుగా...పక్కకు జరిగే క్రమంలో స్కూటీ అదుపు తప్పి... డ్రైనేజీ లేకపోవటంతో కాలువ లోకి దూసుకెళ్లింది. సిమెంట్ ర్యాంపు కావటంతో పల్టీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇరువురు కు తీవ్ర గాయాలైయ్యాయి. అటుగా వెళ్తున్న ప్రయాణికులు గమనించి కాలువ లోకి దిగి క్షతగాత్రులను. స్కూటీ ని బయటకు తీశారు. ఇరువురును స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ లో ప్రధమ చికిత్స చేయించారు ఉదయభాను, పావని, సరిత, కళ్యాణి, ప్రశాంతి, భార్గవి, నందిని, అరుణ, స్వాతి, త్రివేణి, శిరీష, రిచిత, అరుణ, రమాదేవి, సౌజన్య, త్రివేణి, సునంద, హైమావతి, శాంతమ్మ, భాస్కర్ తోపాటు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన సీఎం కప్ క్రీడలు



**నేలకొండపల్లి, మహా:** మండలంలోని బోదులబండలో నిర్వహించిన సీఎం కప్ మండల స్థాయి పోటీలు శనివారం విజయవంతంగా ముగిశాయి. 30, 31 రెండు రోజుల పాటు నిర్వహించిన పోటీలకు విశేష స్పందన లభించింది. మొత్తం 6 కస్టర్ల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ విభాగాలలో జరిగిన పోటీ రసవత్తరంగా జరిగాయి. విద్యార్థులకు రెండు రోజుల పాటు పెందుర్తి మధుసూదన్రావు మెమోరియల్ ట్రస్టు వారు భోజన వసతి తో పాటు, బహుమతులు ప్రధానం చేశారు. దాదాపు రూ.65 వేల ను క్రీడల నిర్వహణ కు అందించి దాతృత్వం ను చాటుకున్నారు. మండల స్థాయిలో ప్రతిభచూపిన క్రీడాకారులను గుర్తించి జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ముగింపు సందర్భంగా విజేతలకు బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు, మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు, సర్పంచ్ కట్టెకోల నాగార్జున్రావు, క్రీడల నిర్వహాణ ఆర్గనైజర్ కార్యదర్శి డి.రామకృష్ణ, హెచ్ఎం. నిర్మలాకుమారి, కాంగ్రెస్ జిల్లా నాయకులు కోడాలి గోవిందరావు, బచ్చలకూరి నాగరాజు, పీడీలు, పీఈటీలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మన మేడం మరో మోనలిసా

- మేడారం నేల మీద అవతరించిన మరో సోషల్ మీడియా స్టార్ వసుంధర యాదవ్
- మంత్రి సీతక్క తో స్టెప్స్ వేసిన వసుంధర యాదవ్ ఐపీఎస్
- సోషల్ మీడియాలో వైరల్ గా మరీన డాన్స్
- ఓవర్ నైట్‌లో సోషల్ మీడియా స్టార్ గా మారిన వసుంధర యాదవ్
- ఖమ్మం జిల్లా కల్లూరు ఎసిపిగా విధులు నిర్వహిస్తున్న వసుంధర యాదవ్



### కల్లూరు ఏసిపిగా వసుంధరా యాదవ్

ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ఆజం గడ్ కు చెందిన 2023బ్యాచ్ ఐపీఎస్ అధికారిణి అని చెప్తున్నారు. ప్రస్తుతం ఖమ్మం జిల్లా కల్లూరు సబ్ కలెక్టర్ గా విధులు నిర్వర్తిస్తున్న అజయ్ యాదవ్ ను పెళ్లి చేసుకున్న ఆమె కల్లూరు ఏసిపిగా పని చేస్తున్నారు. గతంలో గ్రేహౌండ్స్ లో పనిచేసిన అనుభవం ఉన్న ఆమె కల్లూరు ఏసిపి గా బాధ్యతాయుతంగా శాంతిభద్రతల పరిరక్షణ కోసం పని చేస్తున్నారు. వసుంధరా యాదవ్ (యాదవ్ వసుంధర ఫారేబి) ఉత్తరప్రదేశ్ కేడర్‌కు చెందిన 2023 బ్యాచ్ ఐపీఎస్ అధికారిణి, వివాహం తర్వాత తెలంగాణ కేడర్‌కు మారారు. నవంబర్ 2025లో ఖమ్మం జిల్లా కల్లూరు సబ్ డివిజన్ ఏసీపీ గా బాధ్యతలు స్వీకరించారు. ఆమె గతంలో గ్రేహౌండ్స్‌లో ఏఎస్పీగా పనిచేశారు.

**సత్తుపల్లి, మహా:** ఆసియా ఖండంలోనే అతి పెద్ద గిరిజన జాతర అయిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతర దేశ విదేశాలలోని ప్రతి ఒక్కరికి తెలిసే జాతర . మేడారం సమ్మక్క సారలమ్మ జాతరలో ఓ మహిళ ఆఫీసర్ డాన్స్ సోషల్ మీడియాలో హల్చల్ చేసింది. గతంలో కుంభమేళాలో పూసల అమ్ముకునే ఒక యువతి మోనాలిసాగా, ప్రస్తుతం సెలబ్రిటీగా మారిపోగా, ఈసారి మేడారం జాతరలో ఒక ఐపీఎస్ అధికారిణి ఉత్సాహంగా చేసిన గిరిజన డాన్స్ తో నెటిజన్ల మనసులు గెలుచుకుంది. అంతేకాదు మేడారం మోనాలిసా అంటూ ఒక ఐపీఎస్ ఆఫీసర్ ను సోషల్ మీడియాలో వైరల్ చేస్తోంది. ఖమ్మం జిల్లా కల్లూరు ఎసిపి వసుంధర యాదవ్ ఓవర్ నైట్ లో సోషల్ మీడియా స్టార్ అయ్యారు. మంత్రి సీతక్కతో గత నెల జనవరి 29 న డ్యాన్స్ చేసిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. మంత్రి సీతక్క, ములుగు ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, ఉన్న మిగతా సిబ్బందితోపాటు, డాన్స్ చేసిన ఆమెను అందంగా ఉందన్న కారణంతో సోషల్ మీడియాలో తెగ హైలెట్ చేశారు.

# కాపర్ వైర్ దొంగలముఠా అరెస్ట్

**దమ్మపేట ,మహా:** కాపర్ వైర్ వరుస దొంగతనాలతో బెంబేలెత్తుతున్న మండల రైతులకు ఉపశమనం కలిగింది. శనివారం స్థానికంగా ఉన్న పోలీసు స్టేషన్ లో పాల్వంచ డియస్పీ సతీష్ కుమార్ ఏర్పాటు చేసిన పాత్రికేయ సమావేశంలో పట్టుబడిన దొంగల వివరాలు వెల్లడించారు. ఆంధ్రాకు చెందిన ముగ్గురు వ్యక్తులు టాపీ పనిచేస్తూ గ్రామాల్లో ఉన్న రైతులతో పరిచయాలు పెంచుకుంటారు. విద్యుత్ ట్రాన్స్ఫార్మర్స్ ఎక్కడెక్కడ ఉన్నాయనే విషయం తెలుసుకొని రాత్రి సమయాల్లో ముగ్గురు కలిసి ట్రాన్స్ఫార్మర్స్ లో ఉన్న రాగి వైరును దొంగలిస్తారు .అట్టి వైరును ఒక చోట దాచిపెట్టి శనివారం కారులో తరలిస్తుండగా వాహన తనిఖీల్లో అచ్యుతాపురం క్రాస్ రోడ్ వద్ద పట్టుబడ్డారు. పట్టుబడ్డ వారినుండి 90కిలోల రాగి వైరును స్వాదీనపరుచుకుని నిందితులను రిమాండ్ చేసినట్లు పేర్కొన్నారు. అశ్వారావుపేట సిఐ నాగరాజు , యస్పీ సతీష్ కుమార్ ,దమ్మపేట యస్ ఐ సాయికిషోర్ రెడ్డి , లక్ష్మణ్ , నాగముత్యం



,రామ కృష్ణారెడ్డి ,లను జిల్లా యస్పీ రోహిత్ రాజ్ ప్రత్యేకంగా అభినందించారు.





# వైభవంగా ఇరుముడి మహోత్సవం



**నేలకొండపల్లి, మహా:** మండల కేంద్రంలోని నాచేపల్లి గ్రామంలో శనివారం తిరుపతమ్మ, గోపయ్య స్వామి మాల ధారణ స్వాములు, ఇరుముడి కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గురు స్వామి నెహ్రు గురుస్వామి, గిరి గురుస్వామి, ఆధ్వర్యంలో ఇరుముడి కార్యక్రమం ను నిర్వహించారు. 41 రోజులపాటు నీయమ్మ నిష్ఠలతో ప్రత్యేక పూజలు చేసి దీక్షను పూర్తి చేశారు. అమ్మవారి సన్నిధి పెనుగంచిప్రోలు బయలుదేరారు. ఈ సందర్భంగా భక్తులు, ఆటపాటలకు సందడి చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధరావత్ మౌనిక, ( నాగేశ్వరరావు) బానోత్ నెహ్రూ స్వామి, నరేష్ స్వామి, నాగేశ్వరరావు, భార్గవ్, నాగరాజు, బజార్, మహేష్, పుల్లయ్య, నగేష్, మహేష్, శేఖర్, గోపి, అంజి, వినోద్, శివ, గణేష్, సైదులు,సాయి, తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయి సీఎం కప్ పోటీలు ప్రారంభం

## అతిథులుగా పాల్గొన్న తహశీల్దార్, సీఐ, ఎంపీడీఓ, ఎంఈఓ.. విజేతలకు బహుమతులు ప్రధానం









**జూలూరుపాడు, మహా:** మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి సీఎం కప్ ఆటల పోటీలు శనివారం ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను స్థానిక తహసీల్దార్ శ్రీనివాస్, సీఐ శ్రీలక్ష్మి, ఎంపీడీఓ అజయ్, ఎంఈఓ జుంకీలాల్, పాఠశాల హెచ్ఎం లక్ష్మీనరసయ్య తో కలిసి ఘనంగా ప్రారంభించారు. సీనియర్స్ విభాగంలో పురుషులు, స్త్రీల కు కబడ్డీ, కోకో, వాలీబాల్ పోటీలు నిర్వహించారు. జూనియర్స్ విభాగంలో కబడ్డీ, కోకో, వాలీబాల్ ఆటలను నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. సీనియర్స్ కబడ్డీ పురుషుల విభాగంలో పాపకొల్లు క్లస్టర్ ప్రథమ స్థానం పొందగా, జూలూరుపాడు క్లస్టర్ కోకో, వాలీబాల్ ఆటలలో విజేతలుగా నిలిచారు. మహిళ విభాగంలో జూలూరుపాడు క్లస్టర్ కబడ్డీ, కోకో లో ప్రథమ స్థానంలో నిలవగా, వాలీబాల్ లో పాపకొల్లు క్లస్టర్, జూలూరుపాడు క్లస్టర్ విజేతలుగా నిలిచారు. అండర్ 18 బాలుర విభాగాల్లో జూలూరుపాడు క్లస్టర్ కోకో లో పాపకొల్లు క్లస్టర్ వాలీబాల్ లో విజేతలుగా నిలిచారు. అండర్ 18 బాలికల విభాగంలో కబడ్డీ, కోకో, వాలీబాల్ జూలూరుపాడు క్లస్టర్ విజేతలుగా నిలిచారు.అండర్ 18 బాల బాలికలకు మండల స్థాయి, అసెంబ్లీ స్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి లో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

# సాయి ఎక్సలెంట్ పాఠశాల డిజిటలైజేషన్ అభినందనీయం

## జూలూరుపాడు సీఐ శ్రీలక్ష్మి

**జూలూరుపాడు, మహా:** మండల కేంద్రంలోని సాయి ఎక్సెలెంట్ పాఠశాల డిజిటలైజేషన్ చేయడం అభినందనీయమని జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీలక్ష్మి అన్నారు. శనివారం పాఠశాల డిజిటలైజేషన్ కి సంబంధించి బ్రోచర్ ను సీఐ విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద విద్యార్థులకు కూడా కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించడం అభినందించదగిన విషయం అన్నారు. గత ఏడాది విద్యా సంవత్సరంలో సాయి ఎక్సలెంట్ పాఠశాలలో 10 నవోదయ సీట్లు, 70 గురుకుల సీట్లు సాధించడం కూడా చాలా సంతోషమన్నారు. విద్యార్థులు విని నేర్చుకోవడం కాకుండా చూసి నేర్చుకుంటే ఎక్కువ జ్ఞాపకం ఉంటుందని మేధావులు, విద్యావంతులు, కార్పొరేట్ విద్యాసంస్థలు డిజిటలైజేషన్ క్లాసులు నిర్వహిస్తున్నాయని, మన మండలంలో కూడా అదే స్థాయిలో విద్యార్థులకు పాఠాలు బోధించడం గర్వించదగ్గ విషయం అన్నారు. మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మీ పిల్లలను కూడా మంచి విద్యావంతులుగా చేయాలని సూచించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ ఆరేబోయిన కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ పల్లె, పల్లెకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలనే సదుద్దేశంతో 2026 -2027 విద్యా సంవత్సరానికి ముందుకు అడుగులు వేసేదానిలో భాగంగా డిజిటల్ క్లాసులను కార్పొరేట్ లీడ్ అనే సంస్థ తో ఒప్పందం చేసుకొని నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు సిఐ శ్రీలక్ష్మిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రైవేటు విద్యాసంస్థల జిల్లా సెక్రటరీ, సెయింట్ పీటర్స్, మోడల్ స్కూల్ కరెస్పాండెంట్ జోహార్ జో, విశ్వశాంతి పాఠశాల కరస్పాండెంట్ నరసింహారావు, సాయి ఎక్సలెంట్ పాఠశాల డైరెక్టర్లు ఆరెబోయిన



నాగలక్ష్మి, జక్కుల శివకుమారి, ఉపాధ్యాయులు నాగరాజు, అనిత, అశోక్, నభీన, దుర్గ భవాని, సత్యవతి, రమేష్, ఉదయభాను, పావని, సరిత, కళ్యాణి, ప్రశాంతి, భార్గవి, నందిని, అరుణ, స్వాతి, త్రివేణి, శిరీష, రిచిత, అరుణ, రమాదేవి, సౌజన్య, త్రివేణి, సునంద, హైమావతి, శాంతమ్మ, భాస్కర్ తోపాటు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## 58 మంది బాలకార్మికులకు విముక్తి: ఎస్పీ రోహిత్ రాజు



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడంలో భాగంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ స్మైల్ లో భాగంగా ఈనెల ఒకటో తేదీ నుండి 31వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా 05 ప్రత్యేక బృందాల ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ పరిశ్రమలు, వ్యాపార సముదాయాలలో దాడులు నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శనివారం ఒక ప్రకటనను విడుదల చేశారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం ఐదు బృందాలను ఈ దాడులను నిర్వహించడానికి ఏర్పాటు చేయడం జరిగిందని నెల రోజుల పాటు జరిగిన ఈ దాడులలో భాగంగా మొత్తం 58 మంది బాలకార్మికులను పట్టుకొని వారికి విముక్తి కలిగించడం జరిగిందని తెలిపారు. ఇందులో 09 మంది బాలికలు ఉండగా 49 మంది బాలురు ఉన్నారని పేర్కొన్నారు. ఇందులో ఇతర రాష్ట్రాలకు చెందిన 04 బాలికలు, 27 మంది బాలురలను గుర్తించినట్లు తెలిపారు. బాలబాలికలను పనిలో పెట్టుకున్న యాజమానులపై కేసులు నమోదు చేశామన్నారు. జిల్లాలో మొత్తం 36 కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఆపరేషన్ స్మైల్ బృందం పట్టుకున్న వారిని గుర్తించి వారి తల్లిదండ్రులకు సురక్షితంగా అప్పగించడం జరిగిందని తెలియజేసారు. అనంతరం పిల్లల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని వెల్లడించారు. జిల్లాలో ఎక్కడైనా బాలకార్మికులు కనబడితే వెంటనే డయల్ 100 నకు గానీ 1098కి గానీ ఫోన్ చేసి పోలీస్ వారికి సమాచారం ఇవ్వగలరని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఆపరేషన్ స్మైల్ నకు డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి నోడల్ అధికారిగా వ్యవహరించారు. ఆపరేషన్ స్మైల్ బృందంలో పనిచేసి బాలకార్మికులకు విముక్తి కలిగేలా బాధ్యతలు నిర్వర్తించిన షీటీం ఇన్స్పెక్టర్ రాము, ఆరెఎస్సై రమాదేవి, ఎస్సైలు విజయ, సతీష్, శ్రావణ్, రాఘవయ్య, సమ్మిరెడ్డి, లక్ష్మణ్, ఏఎస్సై నాగయ్య, పీసీలు మల్లికాంబ, రాంబాబులను ఈ సందర్భంగా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## సేవలతోనే గుర్తింపు: జిల్లా ఎస్పీ రోహిత్ రాజు







**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** పోలీస్ శాఖలో ఎన్నో ఏళ్లుగా పనిచేస్తూ ఎనలేని సేవలందించి పదవీ విరమణ పొందిన ఏఎస్సై, ఏఆర్ఎస్సై ను శనివారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు తమ శేషజీవితాన్ని కుటుంబ సభ్యులతో కలసి ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. ఎంతో కాలంగా పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలందించిన అధికారుల అనుభవాలను నూతనంగా పోలీస్ శాఖలో భర్తీ అయిన అధికారులు సిబ్బంది స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. పోలీసు శాఖ నుండి పదవీ విరమణ పొందిన అధికారులు సిబ్బందికి ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. తమ దైనందిన కార్యక్రమాలలో వ్యాయామం యోగా ధ్యానం వంటి వాటిని అనుసరిస్తూ తమ ఆరోగ్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అనంతరం పదవీ విరమణ పొందిన ఇద్దరు అధికారులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. పదవీ విరమణ అనంతరం వారికి ప్రభుత్వం నుంచి అందవలసిన ప్రతిఫలాలు త్వరితగతిన అందేలా చూడాలని కార్యాలయ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు, ఎంటిఓ సుధాకర్, జిల్లా పోలీస్ అధికారుల సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# రాబోయే వేసవిలో తాగునీటి సమస్య రాకుండా చర్యలు

**బూర్గంపహాడ్ మహా:** రాబోయే వేసవి కాలంలో గ్రామ పంచాయితీలలో త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె జమలారెడ్డి అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశాల మేరకు బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని రైతు వేదిక లో మండలంలోని 18 గ్రామ పంచాయితీ సర్పంచ్ లు, పంచాయితీ కార్యదర్శులతో వేసవి కాలంలో త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే వేసవికాలంలో, ప్రస్తుతం గ్రామ పంచాయితీలలో త్రాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలపై సమ్మర్ యాక్షన్ ప్లాన్ గురించి సర్పంచులకు, కార్యదర్శులకు పలు సూచనలు చేశారు. మిషన్ భగీరథ ద్వారా వచ్చే నీటిని ట్యాంకులలో నింపే సమయాల్లో నీరు వృధా గా వెళ్లకుండా లీకేజీలు లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు. గ్రామ పంచాయతీలలో ఉన్న చేతి పంపులు పనిచేస్తున్నాయో లేదో పరిశీలించి పనిచేయని వాటిని రిపేర్ చేయించాలని తెలిపారు. కొన్ని గ్రామాలలో మంచినీటి బావులు మోటార్ల ద్వారా ప్రజలు నీటిని సేకరిస్తారని నీటిని ఎప్పటికప్పుడు శుద్ధి చేసేందుకు బ్లీచింగ్ చెల్లించేలా పంచాయతీ కార్యదర్శిలు సర్పంచులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని ఆదేశించారు. భూగర్భ జలాలు అడుగంటకుండా ఇప్పటికే చాలా గ్రామపంచాయతీలలో ఇంకుడు గుంతలు నిర్మించామని తెలిపారు. పైపులైన్ లీకేజీ సమస్య తలెత్తకుండా చూడాలని తెలిపారు. ఈసమావేశంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అర్ డబ్ల్యూఎస్ బ్రహ్మ దేవ్, అసిస్టెంట్ ఇంజనీర్లు కిషోర్, నితిన్, పంచాయితీ సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు, ఉపాధి హామీ పథకం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్గత రోడ్లు అభివృద్ధికి గ్రావెల్ అనుమతివ్వండి

## మండల అభివృద్ధి అధికారి అజయ్‌ను కోరిన నర్సాపురం సర్పంచ్



**జూలూరుపాడు, మహా:** మండల పరిధిలోని పడమట నర్సాపురం గ్రామంలో అంతర్గత రోడ్లు అభివృద్ధి కొరకు గ్రావెల్ తోలకాలకు అనుమతి ఇప్పించాలని గ్రామ సర్పంచ్ సంఘం లక్ష్మీ కుమారి మండల అభివృద్ధి అధికారి పూరేటి అజయ్ ను వినతి పత్రం ద్వారా కోరారు. శనివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ను కలసి గ్రామంలో గ్రావెల్ అవసరాన్ని వివరించారు. సర్పంచ్ లక్ష్మికుమారి మాట్లాడుతూ ఇటీవల కురిసిన అధిక వర్షాలతొ గ్రామంలోని అంతర్గత రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయని, రోడ్లు గుంతలు పడి ప్రజలు, వాహనాలు నడిచే పరిస్థితి లేదని తెలిపారు. నర్సాపురం కాలనీ లోని విధుల్లో ఈ మధ్య కాలంలో రోడ్లపై నీరు నిలిచి బురదమయమై స్థానికులు ఇబ్బంది పడిన విషయాన్ని సర్పంచ్ లక్ష్మి కుమారి ఎంపీడీఓ ద్రుష్టికి తీసుకువెళ్లారు. గ్రామ అవసరాన్ని గుర్తించి రోడ్ల మరమత్తుల కొరకు పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ భూమి నుండి గ్రావెల్ తోలకాలకు అనుమతి ఇప్పించాలని కోరుతూ మండల అభివృద్ధి అధికారి అజయ్ కు వినతి పత్రం అందచేసారు. సమస్య పట్ల సానుకూలంగా స్పందించిన ఎంపీడీఓ సమస్యను మండల తహశీల్దార్ కు తెలిపి అనుమతులు మంజురైయ్యే విధంగా మాట్లాడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి బి హారిక, గ్రామస్తులు లేళ్ల అప్పిరెడ్డి, రామిరెడ్డి, సంఘం చిన్న నాగరాజు, వెలగా తిరపతిరావు, పుప్పాల శ్రీనివాసరావు, లేళ్ల నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల కోసం పరితపించే నాయకుడు కృష్ణారెడ్డి

## సంస్మరణ సభలో వివిధ పార్టీల నేతలు



**కారేపల్లి, మహా:** ప్రజల కోసం పరితపించే నాయుడు దాచేపల్లి కృష్ణారెడ్డి అని సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు పీ.సోమయ్య, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాతా మధు లు అన్నారు. కారేపల్లి మండలం గాదెపాడుకు చెందిన దాచేపల్లి కృష్ణారెడ్డి ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. అయన సంస్మరణ సభ శనివారం నిర్వహించారు. ఈసభలో నాయకులు మాట్లాడుతూ అందరితో కలుపుగోలుగా ఉండే కల్మషం లేని వ్యక్తి అని కొనియాడారు. గాదెపాడు ప్రాంత ప్రజలకు ఏ సమస్య వచ్చినా దాని పరిష్కారంకోసం పట్టుబట్టి పని చేసేవారన్నారు. రైతాంగ సమస్యలపై ముందుడి పోరాటాలు నెరిపారని, చేపల సోసైటీ అభివృద్ధి కోసం పని చేశారన్నారు. కృష్ణారెడ్డి మృతి ఆయన కుటుంబానికే కాక ఈప్రాంతానికి తీరని లోటన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బానోత్ చంద్రావతి, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు సత్యనారాయణ, కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్ర, మాజీ జడ్పీటీసీలు ముత్యాల సత్యనారాయణ, బానోత్ దేవ్లానాయక్, ఉన్నం వీరందర్, వాంకుడోత్ జగన్, సీపీఐ(ఎం) నాయకులు కేసగాని రామ్మూర్తి, ఎండి ఇస్మాయిల్, కొండబోయిన ఉమావతి, తుమ్మోజు రామ్మూర్తి, తలారి దేవప్రకాశ్, గడిపర్తి వీరభద్రరావు, కేలోత్ సూర్యకుమార్, నాగళ్ళ శ్రీనివాసరావు, కేసగాని ఉపేందర్ రావు, పోతర్ల నాగేశ్వరరావు, నానబాల మల్లయ్య, బీఆర్ఎస్ నాయకులు లాకావత్ గిరిబాబు, ముత్యాల వెంకటప్పారావు, దారావత్ మంగీలాల్, హన్మకొండ రమేష్, కాంగ్రెస్ నాయకులు అడ్డగోడ ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# పురాతన శివాలయ భూముల సర్వే..

## దేవాదాయ భూముల పరిరక్షణ మనందరి బాధ్యత

## ఈవో వేణుగోపాలాచార్యులు





**కారేపల్లి, మహా:** దేవాదాయ భూముల పరిరక్షణ మనందరి బాధ్యత అని, ఎవరైనా దేవాదాయ భూములు ఆక్రమిస్తే సహించేది లేదని శ్రీ కోట మైసమ్మ తల్లి దేవస్థానం ఈవో కొండకింది వేణుగోపాలాచార్యులు అన్నారు. శనివారం కారేపల్లి మండలం విశ్వనాథపల్లి గ్రామపంచాయతీ శివారు లింగం బంజర గ్రామంలో కొలువుతీరిన వందేళ్ల చరిత్ర ఉన్న పురాతన శివాలయం(శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం) కు చెందిన దేవాదాయ భూమి సర్వే నెంబర్ 362 లో 3.08 ఎకరాల భూమి హద్దులు నిర్ణయించేందుకు ..గ్రామస్తుల సమక్షంలో ఈవో వేణుగోపాలాచార్యులు సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 362 సర్వే నెంబర్లో మొత్తంగా 11.33 ఎకరాలు విస్తీర్ణం ఉందని , దీనిలో 3.08 ఎకరాలు దేవాలయం కు సంబంధించిన దేవాదాయ భూమి పాత పహాని ప్రకారం ఉందన్నారు. దేవాలయం, దేవాలయ ప్రాంగణం వరకు ప్రస్తుతం 10 గుంటలు మాత్రమే ఉందని, మిగతా భూమిని సర్వే ద్వారా గుర్తించి హద్దులు నిర్ణయిస్తామని , దీనికి గ్రామస్తుల సహకారంతోపాటు హద్దుల్లో ఉన్న రైతుల సహకారం కావాలని ఆయన కోరారు. దీనికి సంబంధించి 362 సర్వే నెంబర్లో ఉన్న 11.33 ఎకరాలకు సంబంధించిన రైతులందరికీ సర్వే నిమిత్తం నోటీసులు అందజేయడంతో పాటు, గ్రామంలో టమకా వేసి సామరస్యంగా సర్వే చేపడతామని, దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉన్నతాధికారులు, జిల్లా సర్వే అధికారుల సూచనల మేరకు హద్దులు నిర్ణయించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ కిరణ్ కుమార్, జిపిఓ రాందాస్, గ్రామ పెద్దలు పొదిలి గిరి సురపురెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, పురం అంజయ్య, రేళ్ళ సత్యనారాయణ, పురం గోవర్ధన్, బడుగుల శ్రీను, మొగిలిచర్ల రాంబాబు, మల్లికార్జునరావు, పురం శంకర్ ,బొమ్మల కృష్ణ పాల్గొన్నారు.



## రామయ్యకు నివాళులర్పించిన అడపా అనిల్ చౌదరి

**తల్లాడ, జనవరి 31 ( మహా న్యూస్):** తల్లాడ మండలం నూతనకల్ గ్రామంలో ప్రోటూ రామయ్య దశదిన కర్మ శనివారం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన విభాగం నాయకులు అడపా అనిల్ చౌదరి హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాపా సుధాకర్, జక్కంపూడి కిషోర్, కటికి కిరణ్ కుమార్, గణేషుల రవి, దీవెల కృష్ణయ్య, శరత్, ప్రభాకర్ రావు, వెంకటేశ్వరరావు ఉన్నారు.

# పోటీదారులకు టికెట్ల పరీక్ష..!

**భద్రాద్రి బ్యూరో, మహా:** మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ లభించడంతో పాటుగా ఇటు రిజర్వేషన్లు ఖరారు కావడం అటు నామినేషన్ల ప్రక్రియ సైతం పూర్తయింది. అయినా అభ్యర్థిత్వాలు ఖరారు కాకపోవడం ఆశావహులకు అగ్ని పరీక్షలా మారింది. టికెట్ వస్తుందో... లేదో తెలియని టెన్షన్లో పోటీదారులు ఉన్నారు. కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లు ఉండగా కాంగ్రెస్, బిజెపి, సిపిఐ, సిపిఎం, జనసేన, బీ ఎస్పీ, పార్టీలతో పాటుగా ఇతర పార్టీల నుండి 806 నామినేషన్లు దాఖలయ్యాయి. కొందరు పార్టీల నుంచి నామినేషన్ వేగా మరికొందరు స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్లు వేశారు. అయితే కాంగ్రెస్, సీ పి ఐ నుండి ఒక్కొక్క డివిజన్లో ఇద్దరు, ముగ్గురు రంగంలో ఉన్నారు. వీరిలో ఎవరికి అభ్యర్థిత్వం దక్కుతుందో తెలియక తలలు పట్టుకుంటున్నారు. కాంగ్రెస్, సిపిఐ పొత్తు ఉంటుందని రెండు మూడు రోజులుగా ప్రతిష్టంభన సాగుతుంది. దీంతో ప్రస్తుత పొత్తు కుదిరే పరిస్థితి లేదని, కొందరు సిపిఐ నాయకులు బహిరంగంగా చెబుతున్నారు. అయితే కాంగ్రెస్ లో ఎవరికి టికెట్ వస్తుందోనని నామినేషన్ వేసిన వారిలో హై టెన్షన్ నెలకొంది. అభ్యర్థుల పేర్లు ఖరారు అయితే ప్రచారం చేసుకునేందుకు సిద్ధంగా ఉన్నారు. కొందరు తమ పేర్లు ఖరారు కాకపోయినప్పటికీ కొన్ని డివిజన్లో ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. కార్పొరేషన్ లో ఈ పరిస్థితి ఉంటే జిల్లా లోని అశ్వరావుపేట, ఇల్లందు మున్సిపాలిటీలలో కాంగ్రెస్ తరపున పోటీలో ఉన్న అభ్యర్థుల గెలుపు కోసం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణలు ప్రచారాన్ని ప్రారంభించారు.

## వైరా మున్సిపాలిటీ చైర్ పర్సన్ రేసులో కట్టా స్వరూపరాణి

**వైరా, మహా :** వైరా మున్సిపాలిటీ చైర్ పర్సన్ రేసులో పట్టణానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, అందరికీ సుపరిచితులు కట్టా కృష్ణార్జున్ రావు సతీమణి స్వరూపరాణి ముందు వరుసలో ఉన్నారు. సీనియర్ నాయకులుగా ప్రత్యేక గుర్తింపు పొందిన కృష్ణార్జున్ రావు బీఆర్ఎస్ గెలుపును తన భుజాలపై వేసుకున్నారు. తన తోటి సీనియర్ నాయకులను కలుపుకొని పోయి పార్టీ గెలుపే ధ్యేయంగా పనిచేసేందుకు సిద్ధమవుతున్నారు. బలమైన సామాజిక వర్గంతో పాటు ఆర్థికంగా బలమైన నాయకుడు కావడంతో బీఆర్ఎస్ పార్టీ చైర్పర్సన్ పదవిని ఆయన సతీమణికి ఇచ్చేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ మేరకు కట్ట స్వరూపరాణి ఐదో వార్డులో కౌన్సిలర్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. ఈ మేరకు ప్రచారానికి అవసరమైన ఏర్పాట్లను కూడా సిద్ధం చేసుకున్నారు. మాజీ మండల ప్రజా పరిషత్ అధ్యక్షులుగా పనిచేసిన అనుభవం ఉన్న కట్టా రాజకీయంగా ఎంతో చాణక్యం కలిగిన నేతగా వైరాలో ప్రత్యేక గుర్తింపు ఉంది. అదేవిధంగా అనేక సంఘాల్లో ఆయన నాయకత్వంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నారు. ప్రముఖ వ్యాపారవేత్తగా కూడా ఆయనకు మంచి పేరు ప్రఖ్యాతలు ఉన్నాయి. దీంతో ఆమె గెలుపు సునాయాసం కానుంది. అన్ని పార్టీల నాయకులతో సంబంధాలు ఉన్న కట్టా గెలుపు పై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. రెండు రోజుల్లో ఉపసంహరణలు ఉండటంతో ఇప్పటికే ప్రచార ఏర్పాట్లను ముమ్మరం చేస్తూ రాజకీయాన్ని వేడెక్కిస్తున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీని ఓడించి



కౌన్సిలర్ గా గెలిచేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఏదేమైనాప్పటికీ ఆయన సతీమణి గెలుపుతో పాటు మిగతా ప్యానల్ ని కూడా గెలిపించే బాధ్యతలు ఉన్నాయి. చివరకు విజయం ఎవరిని వరిస్తుందో మరి కొద్ది రోజుల్లో తెలియాల్సి ఉంది.





## సీఎం కప్ విజేతలకు బహుమతుల ప్రధానం చేసిన అధికారులు

**కారేపల్లి, మహా:** మండల స్థాయి సీఎం కప్ 2026 పోటీలలో గెలిచిన క్రీడాకారులకు మండల అధికారులు శనివారం బహుమతులను ప్రధానం చేశారు. 100 మీటర్ల పరుగు పందెం జూనియర్స్ బాలికల విభాగంలో మొదటి బహుమతి ఎస్.కె సానియా ఈఎంఆర్ఎస్, ద్వితీయ బహుమతి కే భావన్య డి ఏ వి మాదారం, సీనియర్స్ బాలికల విభాగంలో యశస్విని మోడల్ స్కూల్, సాక్షి సింగరేణి హై స్కూల్, 100 మీటర్స్ బాయ్స్ సీనియర్ విభాగంలో రామ్ చరణ్ డి ఏ వి మాదారం, ద్వితీయ బహుమతి శ్యామ్ మోడల్ పాఠశాల, జూనియర్స్ బాయ్స్ విభాగంలో లోకేష్, మనోజ్ కుమార్, 400 మీటర్స్ సీనియర్స్ విభాగంలో యశస్విని మోడల్ స్కూల్, ద్వితీయ బహుమతి మేఘన, జూనియర్ గర్ల్స్ విభాగంలో మొదటి బహుమతి ఎస్.కె అరిఫా ఈఎంఆర్ఎస్, ద్వితీయ బహుమతి సాక్షి హై స్కూల్, కబడ్డీ బాయ్స్ విభాగంలో మొదటి బహుమతి కొమ్ముగూడెం, ద్వితీయ బహుమతి మాదారం, కబడ్డీ గర్ల్స్ విభాగంలో మొదటి బహుమతి మోడల్ స్కూల్ సింగరేణి, ద్వితీయ బహుమతి ఈఎంఆర్ఎస్, వాలీబాల్ బాయ్స్ విభాగంలో మొదటి బహుమతి సీతారాంపురం,ద్వితీయ బహుమతి సింగరేణి, కో..కో పోటీల్లో మొదటి బహుమతి సీతారాంపురం ద్వితీయ బహుమతి పేరేపల్లి, బాలికల వాలీబాల్ విభాగంలో మొదటి బహుమతి ఈఎంఆర్ఎస్ సింగరేణి, ద్వితీయ బహుమతి కేజీబీవీ సింగరేణి, కోకో బాలికల విభాగంలో మొదటి బహుమతి ఈఎంఆర్ఎస్ సింగరేణి, రెండవ బహుమతి డిఏవి మాదారం పాఠశాలల విద్యార్థులు బహుమతులను గెలుచుకున్నారు.ఈ బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో తహసిల్దార్ రమేష్, ఎంపీడీవో శ్రీనివాసరావు,ఎంఈఓ జయరాజు,ఎస్సై బైరు గోపి, ఉపాధ్యాయులు,వ్యాయామ ఉపాధ్యాయులు, కొమ్ముగూడెం సర్పంచ్ కల్తీ భద్రం తదితరులు పాల్గొన్నారు.

## జిఎం(ఫైనాన్స్) సుబ్బారావుకి ఆత్మీయ సన్మానం



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** సింగరేణి సంస్థ జనరల్ మేనేజర్(ఫైనాన్స్) ఎం.సుబ్బారావు పదవి విరమణ పొందిన సందర్భంగా ఆయనకు శనివారం సింగరేణి ప్రధాన కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్ నందు ఐ అండ్ పిఎం డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ సుమారు 37 సంవత్సరాల సుధీర్ఘ సర్వీసులో సుబ్బారావు సింగరేణి సంస్థలో పలు పదవుల్లో క్రమ శిక్షణతో అంకిత భావముతో విధులు నిర్వహించి స్నేహపూర్వకంగా అందరి మన్ననలు పొందారని పేర్కొన్నారు. ఫైనాన్స్ విభాగంలో తనదైన శైలిలో ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చారని కొనియాడారు. పదవీ విరమణ అనంతరం వారి శేషజీవితం ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో గడపాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమములో డైరక్టర్(ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ, డైరక్టర్(పి అండ్ పి)కే.వెంకటేశ్వర్లు, డైరక్టర్(ఈ అండ్ఎం) ఎం.తిరుమలరావుతో పాటు జిఎం(సిపిపి) ఏ.మనోహర్, జిఎం(క్వాలిటి)ఏ.రవి కుమార్, జిఎం(సేఫ్టీ) కే.సాయిబాబు, జిఎం(పర్సనల్) ఐఆర్ అండ్ పిఎం కవితా నాయుడు, జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్, జిఎం(పర్సనల్) ఈఈ అండ్ ఆర్సి ఏ.జి.ఎం.మురళీధర రావు, జిఎం(ఎంఎస్) బొజ్జ రవి, జిఎం(సిహెచ్పి) పి.ఎలిషా, జిఎం(సివిల్)డి.వెంకటేశ్వర్లు, జిఎం(ఐ అండ్ పిఎం)సిహెచ్.శ్రీహరి, జిఎం(ట్రాన్స్పోర్ట్)ఎం.రామనాథం, జిఎం(ఈ అండ్ ఎం) పి.మురళీ కృష్ణ, జిఎం(స్టోర్స్) కే.ప్రసాదరావు, జిఎం(పి అండ్ పి) జి.దేవేందర్, జిఎం(సోలార్) బి.సీతారామం, హెచ్ఓడి(విజిలెన్స్)పి.రాజీవ్ కుమార్, అధికారులు పాల్గొన్నారు.